

సిద్దిపేట రూరల్ : లబ్దిదారుకు చెక్కు అందజేస్తున్న ఆర్బీఐ రీజనల్ డైరెక్టర్ చిన్మయ్ కుమార్

# అక్షరాస్యతతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పటిష్టం

## ● ఆర్బీఐ రీజినల్ డైరెక్టర్ చిన్మయ్ కుమార్

వర్గల్/సిద్దిపేట రూరల్ , సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : ఆర్థిక అక్షరాస్యతతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పటిష్టమవుతుందని ఆర్బీఐ రీజినల్ డైరెక్టర్ చిన్మయ్ కుమార్ అన్నారు. బుధవారం వర్గల్ మండలం గౌరారంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో బ్యాంకు వినియోగదారులకు, మహిళా సంఘాల సభ్యులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక నైపుణ్యతను పెంపొందించేందుకు ఆర్బీఐ చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఫోన్‌లో వచ్చిన అనవసరమైన లింకులను ఓపెన్ చేయవద్దని, ఓటీపీలు, పాస్‌వర్డ్లు ఇతరులకు చెప్పవద్దని అవసరమైతే బ్యాంకు అధికారులను సంప్రదించాలని సూచించారు. అదేవిధంగా నారాయణ రావుపేట మండల కేంద్రంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బ్యాంకు వినియోగదారులకు, రైతులకు, మహిళా సంఘాల సభ్యులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సందర్భంగా ఆర్బీఐ రీజినల్ డైరెక్టర్ చిన్మయ్ కుమార్ బ్యాంకు రుణాలు, పొదుపు, పెట్టుబడులు, ఆర్థిక రక్షణ, బీమా వంటఇ అంశాలకు ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆర్బీఐ జనరల్ మేనేజర్ సుప్రభాత్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ గోమతి, లీడ్ బ్యాంక్ మేనేజర్ హరిబాబు, తెలంగాణ గ్రామీణ బ్యాంకు రీజినల్ మేనేజర్ ఉదయ్ కిరణ్ , యూబీఐ డీజీఎం అరవింద్, రిజనల్ హెడ్ శ్రీనివాస్, బ్యాంకు మేనేజర్లు మహేందర్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.